## విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో లక్షలాది మంది పాఠకుల అభిమానాన్ని చూరగొంటున్న 'సూర్య ప్రభా' ఈ-పేపర్‌లో పని చేయుటకు జిల్లా, నియోజకవర్గాలు, మండలాల వారీగా విలేఖరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించగలరు.

ఫోన్–8985829417



# సూర్య ప్రభా

తెలుగు జాతీయ దిన పత్రిక

సంపుటి : 2 సంచిక : 11 ఎడిటర్ : ఇ.సంజీవరెడ్డి బుధవారం జూలై 9 2025 పేజీలు:4


## హరీశ్ రావుకు మరోసారి నోటీసులు..!



మాజీ మంత్రి హరీశ్ రావుకు కాళేశ్వరం కమిషన్ మరోసారి నోటీసులు పంపింది. గత నెల విచారణకు హరీశ్ రావు హాజరు కాగా.. మరోసారి నేడు విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, మేడిగడ్డ, అన్నారంపై జస్టిస్ పీ చంద్రఘోష్ కమిషన్ విచారించనుంది. మాజీ మంత్రి హరీశ్ రావుకు కాళేశ్వరం కమిషన్ మరోసారి నోటీసులు పంపింది. గత నెల విచారణకు హరీశ్ రావు హాజరు కాగా.. మరోసారి నేడు విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన విషయాలపై జస్టిస్ పీ చంద్రఘోష్ కమిషన్ విచారించనుంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ, సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను కూడా విచారించింది. ఈ క్రమంలోనే మళ్లీ హరీశ్ రావును విచారించనుంది.

## గ్రూప్-1పై హైకోర్టు తీర్పు రిజర్వు.. అభ్యర్థుల్లో హైటెన్షన్



గ్రూప్-1 మెయిన్స్‌ను టీజీపీఎస్సీ అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించింది. ఇది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలతో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ వివాదంపై న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర్రావు వాదనలు విని తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు వాదనలు ముగించి తీర్పును రిజర్వులో పెట్టింది. గ్రూప్-1 మెయిన్స్‌ను టీజీపీఎస్సీ అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించింది. అయితే మూల్యాంకన ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలతో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ముఖ్యంగా సిద్దిపేటకు చెందిన కె. పరశురాములుతోపాటు మరికొందరు అభ్యర్థులు టీజీపీఎస్సీ పరీక్ష తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పరీక్ష పత్రాల మూల్యాంకనంలో ప్రాతిపదిక లేదు. సమీక్ష విధానాల స్పష్టత లేదని పిటిషన్లు చెబుతున్నాయి.

పిటీషన్లను కొట్టివేయాలని కోర్టును

తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు వాదనలు ముగించి తీర్పును రిజర్వులో పెట్టింది. గ్రూప్-1 మెయిన్స్‌ను టీజీపీఎస్సీ అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించింది. అయితే మూల్యాంకన ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలతో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ముఖ్యంగా సిద్దిపేటకు చెందిన కె. పరశురాములుతోపాటు మరికొందరు అభ్యర్థులు టీజీపీఎస్సీ పరీక్ష తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పరీక్ష పత్రాల మూల్యాంకనంలో ప్రాతిపదిక లేదు. సమీక్ష విధానాల స్పష్టత లేదని పిటిషన్లు చెబుతున్నాయి. ఇప్పటికే సర్టిఫికెట్లవెరిఫికేషన్ పూర్తయిందని తదుపరి ప్రక్రియకు అనుమతించాలన్నారు. అయితే పిటిషనర్లు మాత్రం టీజీపీఎస్సీ పరీక్షను నిర్వహించిందని పారదర్శకత లేకుండా కీలకమైన పోస్టుల భర్తీ జరగడాన్ని ప్రశ్నించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు ఇవ్వడం, బయోమెట్రిక్ అమలు విషయంలో తలెత్తిన లోపాలు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. తెలుగు మీడియం అభ్యర్థులను నిబంధనల ప్రకారం అర్హతలేని మూల్యాంకనదారులతో పత్రాలు దిద్దించారని.. ఇది తీవ్రమైన అసమానతలకు దారితీసిందని పిటిషనర్లు వాదించారు. ఈ వివాదంపై న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్రావు వాదనలు పూర్తిగా విని తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించారు.

## వైఎస్ఆర్ పేరుతో వ్యవసాయ అవార్డులు.. డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన



దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుగా అభ్యుదయ రైతులకు అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకట న చేశారు. అందులో భాగంగా వైఎస్ఆర్ పేరు మీద ఒక ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా కార్యక్రమాలను నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా బంజారాహిల్స్ వద్ద కాంగ్రెస్ నేతలు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వచ్చే వర్థంతి కల్లా ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేసి వ్యవసాయ రంగంలోనిష్ణాతులైన వారిని, వ్యవసాయంపై రీసెర్చ్ చేస్తున్న వారిని, ఈ ప్రాంత అభివృద్ధికి వ్యవసాయ రంగానికి దోహదపడుతున్న వారిని గుర్తించి వైఎస్ఆర్ పేరుమీద అవార్డులు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ ను నిత్యం స్మరిస్తూ.. వారి ఆలోచనను ముందుకు తీసుకువెళతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వైఎస్ఆర్ అంటే మొదట గుర్తుకువచ్చేది వ్యవసాయం.. ప్రాజెక్టులేనని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.రెండు జీవనదుల్లో ప్రవహిస్తున్న నీటిని ప్రాజెక్టులు కట్టి నీటిని పంట పొలాలకు పారించిన ఆలోచన వైఎస్ఆర్ ది అని కొనియాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేనిలోటును ఎవ్వరూ రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రజలకు తీర్చలేరని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి తప్పిన ప్రమాదం.. కారులో చెలరేగిన మంటలు



సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి పెను ప్రమాదం తప్పింది. ఇవాళ ఆయన ప్రయాణిస్తున్న కారులో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహబూబాబాద్ నియోజవర్గ పర్యటనలో భాగంగా సొమ్లాతండాలో హెలిప్యాడ్ వద్దకు ఇన్నోవా క్రిస్టా కారులో వేం నరేందర్ రెడ్డి వెళ్తుండగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనను సురక్షితంగా కారులోంచి బయటకు తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న వారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేయగా.. సకాలంలో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు

## 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.. ఏఐటీయూసీ కార్మిక సంఘం పిలుపు..



**కుత్బుల్లాపూర్ (సూర్య ప్రభా)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని జగద్గిరిగుట్ట పరిధిలోని భావననిర్మాణ లేబర్ అడ్డాలో 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె లో నిర్మాణ కార్మికులు పాల్గొనాలని మాట్లాడుతూ భవననిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం టెండర్లు ప్రయత్నం చేస్తున్నారని, పోరాడి వి ఐ సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తొలగించి 4 కోడ్స్ గా విభజించి అమలు జరుపాలని చూస్తున్నారని , కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనిసవేతనం 26000రూపాయలు నిర్ణయించి అమలుపరచాలని , సంఘటిత, అసంఘటిత కార్మికులకు నెలకు 9 వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఏఐటీయూసీ కార్మిక సంఘం పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమములో ఏ ఐ టి యు సి రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి యేసురత్నం , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాసులు, భావననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రావు, జగద్గిరిగుట్ట లేబర్ అడ్డా నాయకులు రాములు,సామ్యూల్, ముసలయ్య, యాదగిరి, ఆస్బెస్టాస్ కాలని అడ్డా నాయకులు బాలాజీ , అడ్డా కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు

## రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ (సూర్య ప్రభా)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని డివిజన్.1 , క్రాంతినగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్.ఎం.సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జి వి. రెడ్డి, నవీన్, ప్రభాకర్, బుగ్గ రెడ్డి,రాజసుర, శ్రీధర్, సురేష్, నరసింహ మరియు తదితరులు.

## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు







**కుత్బుల్లాపూర్ (సూర్య ప్రభా)**

మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రగతి నగర్ లో విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘన నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్.ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# నిసార్ ను స్మరించుకుందాం భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దాం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహామండలి సభ్యులు**



**కుత్బుల్లాపూర్ (సూర్య ప్రభా)**

ప్రజా కవి, వాగ్గేయకరుడు, మహమ్మద్ నిసార్ సమాజ సేవను ప్రముఖ కవులు, కళాకారులు పేరుపేరునా కొనియాడారు,మంగళవారం స్థానిక షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన నిసార్ యాది సభలో పాల్గొన్న కవులు కళాకారులు మాట్లాడుతూ నిసర్ ఒక ప్రజా కళాకారుడిగా సమాజ శ్రేయస్సుకోరి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, పసునూరి రవీందర్, పల్లె నర్సింహా, మాట్లాడుతూ ప్రజా కళాకారునిగా నిసార్ తెలంగాణ ప్రజానాట్యమండలిలో క్రియాశీలక పాత్ర వహించారని, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారని ఎటువంటి స్వార్థం లేనివాడు నిసార్ ప్రభుత్వంతో చర్చించి పుస్తక రూపంలో తీసు కువచ్చే ప్రయత్నం చేస్తామని వాళ్లు తెలిపారు, ఈ సందర్భంగా నిస్సార్ భాయ్ పాడిన పాటలను వాళ్లు పాడి సబికులను ఆలోచింపజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ నేటి కవులు కళాకారులు నిసార్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయనతో పయనం చేయడం గర్వంగా ఉందని అన్నారు, శాంతి సంఘం నాయకులు కిషన్ రావు మాట్లాడుతూ నేటి యువత పెడతారు పడుతున్న ఈ తరుణంలో నిస్సార్ రాసినటువంటి పాటలను నేటికీ ప్రదర్శించే అవకాశం ఉందని వాటిని ప్రజానాట్యమండలి ఉపయోగించాలని హితువు పలికారు, కుల నిర్మూలన సంఘం నాయకులు రవుఫ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం నిస్సార్ చేసిన సేవలను గుర్తు చేశారు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ వాస్తవానికి నిస్సార్ లేని లోటు పూడ్చడం చాలా కష్టమని నిస్సార్ ను ప్రజానాట్యమండలి కోల్పోవడం తీరనిలోటని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ సహాయ కారదర్శి ఉప్పలయ్య, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి మహేష్, హరినాథ్ రావు,స్వామీ, సహదేవ్ రెడ్డి,సదానందం, సాయిలు,ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు బాబు,కార్యదర్శి భాస్కర్,జర్నలిస్టు డప్పు రామస్వామి, తొండ వెంకట్,మల్లేష్, దుర్గయ్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రమీల, రాజేశ్వర్ రావు, కళాకారుడు బాలు,మహమ్మద్ నిసార్ కుమారులు రిజ్వాన్ మరియు మనవళ్లు, మహిళా సంఘం నాయకులు హైమావతి. ఈ సందర్భంగా క్రాంతి కళాబృందం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాచారి పాడిన పాటలు సబికులను ఆలోచింపజేశాయి,...

# తక్షణ సాయంతో కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....




మంగళవారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తీ కాలనీకి చెందిన మహదేవ్ నారాయణ తండ్రి మహదేవ్ పండరీనాథ్ (70) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.50 లక్షల రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా ఈరోజు చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ...తక్షణ సాయంతో కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులుగా నిలిచిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్. చింతల్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, శ్రీవెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పాపులు గౌడ్, సంపత్ రెడ్డి, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు..

జననేత పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు ఆరే శ్యామల కారుమూరి వెంకట్ రెడ్డి స్పోక్ పర్సన్స్ వైయస్సార్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేయించి వైయస్సార్సీపీ నాయకులకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోవైయస్సార్ అభిమానులు ఆదినారాయణ రెడ్డి,శ్రీనివాస్, రమేష్ ,రాఘవరెడ్డి,రాజు,సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఉదయ్, రాజు,దయామని,లలిత మన్మధరావు,రాంభూపాల్ రెడ్డి,రామాంజనేయులు, రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ముఖ్యమంత్రి వర్యులు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు :- మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా *మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపల్ పరిధిలో మేడ్చల్ చెక్ పోస్ట్ లో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ*.ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,*మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మాట తప్పని,మడమ తిప్పని,ఓటమెరుగని మహానేత డాక్టర్ వైయస్ఆర్ ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ,రైతులకు ఉచిత విద్యుత్,రైతులకు విద్యుత్ బకాయిలు మాఫీ,రైతులకు రుణాలు మాఫీ,రైతాంగానికి సరైన సమయంలో సబ్సిడీ పైన విత్తనాలు అందివ్వడం,మహిళలకు పావుల వడ్డీకి రుణాలు,వృద్ధులకు వితంతులకు అర్హులైన వారందరికీ ప్రతి నెల 200 వందల పింఛన్,వికలాంగులకు 500 వందల పింఛన్,అభయ హస్తం కింద 60 సంవత్సరాల మహిళలకు పింఛన్లు అందించినారు,రెండు రూపాయలకే కిలో బియ్యం,జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు చేపట్టి లక్షలాది ఎకరాలకు రైతాంగానికి సాగునీరు అందించినారు,108 అత్యవసర అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి వందలాదిమంది నిరుపేదల ప్రాణాలు కాపాడినారు,104 అంబులెన్స్లు ఏర్పాటు చేసి ప్రతి నెల రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేయించినారు,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలు పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే విధంగా చేసినారు,*ముఖ్యమంత్రి సహాయ నిధి(CMRF) కింద లక్షలాదిమంది నిరుపేదలకు కోట్లాది రూపాయలు అందించారు,రాష్ట్రంలో అవసరం ఉన్న చోట ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసినారు,ప్రతి విద్యార్థి గొప్ప చదువులు చదివి కలెక్టర్లు,డాక్టర్లు,ఇంజనీర్లు,ఇంకా తదితర రంగాలలో రాణించాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టినారు,ఇందిరమ్మ ఇండ్ల పథకంతో రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ ఇండ్లు కట్టించినారు,రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించినారు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి అదేవిధంగా ఇంగ్లీష్ మీడియాని కూడా ప్రారంభించి దానితోపాటు స్కూల్ డ్రెస్సులు ఇవ్వడం మధ్యాహ్నం భోజనాన్ని కూడా విద్యార్థులకు అందించే పథకాన్ని ప్రవేశపెట్టినారు,*మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించినారు,మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించినారు,నిరుద్యోగ యువతకు లక్షలాదిమందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించినారు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు కార్పొరేషన్ లోన్లు అందించినారు,*రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ను నిర్మించినారు,ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసినారు,మెట్రో రైలు కోసం కృషి చేసినారు,నిత్యం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మరియు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని వెంట వెంటనే అధికారులకు ఆదేశాలు జారీచేసి సమస్యలు పరిష్కరించుమనేవారు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదుగురి మహిళలకు మంత్రి పదవులు ఇచ్చినారు,అదేవిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో మహిళాకి హోంమంత్రి పదవి ఇచ్చినారు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని,కౌన్సిలర్లకు,చైర్మన్లకు,కార్పొరేటర్లకు,మేయర్లకు,వార్డుసభ్యులకు,ఉపసర్పంచుల కు,సర్పంచులకు,ఎంపిటిసిలకు,ఎంపీపీలకు,జెడ్పిటిసిలకు,జిల్లాపరిషత్.చైర్మన్లకు,ఎమ్మెల్యేల కు,ఎమ్మెల్సీలకు.ఎంపీలకు,మంత్రులకు,ఇతర.ప్రజాప్రతినిధులకు.మరియు.అధికారులకు,ప్ర జలకి సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి అనేక అధికారాలు ఇచ్చి వారి గౌరవాన్ని నిలబెట్టినారు,*ఈ విధంగా ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నెరవేర్చడమే కాకుండా మేనిఫెస్టో లేని ఎన్నో పథకాలను ప్రజలకు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు*.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్,మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ శ్రీ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంజర్ల స్వామి యాదవ్,కౌడే మహేష్ కురుమ,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఆరీఫ్,బట్టు మధు,మాజీ ఉప సర్పంచ్లు బొక్క రఘుపతి రెడ్డి,మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్,కనకాల నాగభూషణం,రామన్నగారి సంతోష్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,కనకాల శివ కుమార్,చంద్రయ్య గౌడ్,నర్సింహ్మా రెడ్డి,నడికొప్పు రంజిత్ ముదిరాజ్,వరధా రెడ్డి,కాలేరు శ్రీకాంత్ వంజరి,ప్రకాష్ రెడ్డి,మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),గర్దాస్ నరేందర్,పత్తి శంకర్,మురళీ గౌడ్,వేముల రంజిత్ రెడ్డి,టైలర్ రాజు గౌడ్,పాషా,మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

